గంగమ్మ ఒడికి గణనాథులు

ప్రశాంతంగా ముగిసిన గణేశ్ నవరాత్రులు- స్వాగత వేదికల ఏర్పాటు..ప్రసాదాల పంపిణీ

వేలం పాటలో..లడ్డూ దక్కించుకున్నవారు

మెహిదీపట్నం: కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ హనుమాన్ ఆలయం వద్ద వినాయకుడి లడ్డూను సంజయ్ అగర్వాల్,జితేందర్ అగర్వాల్‌లు రూ. 2లక్షల 61వేలకు వేలంపాటలో గెలుచుకున్నారు.

మోహిదీపట్నం: సజ్జిమండిలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డూను కుడుముల రాకేష్ రూ. 2లక్షల 16 వేలకు వేలం పాటలో గెలుచుకున్నారు.

మెహిదీపట్నం: ఓల్డ్ మల్లేపల్లిలో శ్రీగణేష్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద పెద్ద లడ్డూను ప్రదీప్ ఉపాధ్యాయ రూ. 43వేలకు,చిన్న లడ్డూను సంజూ కుమార్‌లు వేలంపాటలో గెలుచుకున్నారు.

పటేల్‌నగర్ దేవస్థాన కమిటీ వినాయకుడి లడ్డూను రూ.3.63లక్షలకు దక్కించుకున్న అనుపాటి శ్రీనివాస్‌రెడ్డి

చెప్పల్‌బజార్ విశ్వరూప విఘ్నేశ్వరుడికి వీడ్కోలు పలుకుతున్న కార్పొరేటర్ ఉమా తదితరులు

అంబర్‌పేట, సెప్టెంబర్17 : గణపతి పప్పా మోరియా...ఆదా లడ్డు చోరియా..జై బోలో గణేశ్ మహరాజ్‌కీ జై అంటూ చిన్నా పెద్దా వయోబేధం లేకుండా డప్పు చప్పుళ్లకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ యువత కేరింతలు కొడుతూ గణేశ్ శోభాయాత్రలో సందడి చేశారు. అంబర్‌పేట, ముషీరాబాబ్, అబిడ్స్‌తో పాటు పాతబస్తీ నియోజకవర్గంలో గణేశ్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. పోలీసులు ఉదయం నుంచే నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రయత్నించినా సాయంత్రం 5 గంటల నుంచి ఊరేగింపు కార్యక్రమాలు జోరందుకున్నాయి.

అత్యంత వైభవంగా శోభాయాత్ర..

చిక్కడపల్లి: వినాయక నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ముగిసాయి. మంగళవారం వినాయ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.వివేక్‌నగర్‌లో ఏర్పాటు వినాయకుడిని ఎమ్మెల్యే ముఠాగోపాల్ దర్శించుకున్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవాలు

అబిడ్స్, సుల్తాన్‌బజార్, మెహిదీపట్నం, తెలుగు యూనివర్శిటీ: వినాయక నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నిమజ్జన మార్గం భక్తులతో కిక్కిరిసి పోయింది. ఎంజే మార్కెట్ చౌరస్తాలో 1960 ఫియట్ కారులో డాక్టర్ ఏపీ చారి స్టీల్ ప్లేట్‌లతో తయారు చేసిన వినాయక ప్రతిమ ఆకట్టుకుంది.

విఘ్నేశ్వరుడికి ఘనంగా పూజలు,అన్నదానాలు,వీడ్కోలు



తిలక్‌నగర్‌లో చివరిరోజు గణేషుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే వెంకటేశ్

అబిడ్స్ చర్మాస్ వద్ద భక్తులకు అన్నదానం చేస్తున్న వ్యాపారులు

వివేక్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించకున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

కాచిగూడ: కాచిగూడ డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణనాథులకు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ పూజలు నిర్వహించి, వీడ్కోలు పలికారు....అదే విధంగా నెహ్రూనగర్ వినాయకుడికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్,భరత్‌ముదిరాజ్, బీమాగౌని కృష్ణా గౌడ్, కాలేరు రామకృష్ణ, తదితరులు పూజలు నిర్వహించారు.

మొజాంజాహి మార్కెట్ చౌరస్తాలో కిక్కిరిసిన జన సందోహంలో నిమజ్జనానికి తరలుతున్న భారీ గణనాథులు

నిమజ్జనానికి తీసుకెళ్తున్న వాసు గ్రూప్ అధినేతలు బెజుగాం శ్రీనివాస్ (వాసు) గుప్తా, బెజుగాం రమేష్ (రాము)

మొజాంజాహి మార్కెట్‌లో అన్న ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్న బట్కిరి శివానంద్, బెజిని శ్రీనివాస్, ఆర్ లక్ష్మణ్‌రావు, బి విద్యానంద్ తదితరులు

గుడిమల్కాపూర్ నుంచి ట్యాంక్‌బండ్‌కు

ANWARUL ULOOM COLLEGE OF BUSINESS MANAGEMENT
Approved by AICTE, Affiliated to Osmania University &Recognised by Govt.of TS.
New Mallepally Hyderabad 500001.
(Muslim Minority Institution)
ADMISSIONS NOTIFICATION
For category "B" Seats (Management Quota)

COURSE	TOTAL INTAKE	"B" CATEGORY
MBA	300	90
MCA(SF)	60	18

Admissions will be made on merit in order of preference as per Telangana State Norms.
Application can be obtained and submitted from the college on all working days from 20/09/2024 to 03/10/2024, between 10 am to 4 pm on payment of Rs.1000/- towards application and registration. Tution Fee Fix by TAFRC Telangana: Rs.75000/-per year for MBA and Rs.27000/-for MCA, **Further Details contact: 040-23340208, 7780606642, and 9885062290.**

పోచంపాడు ప్రాజెక్టుకు నిమజ్జనానికి తీసుకెళ్తున్న నల్లకుంట డివిజన్ నర్సింహాబస్తీ నాయకులు

వినాయక నిమజ్జనంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు మురా జయసింహ

నల్లకుంట ఫీవర్ చౌరస్తాలో ప్రసాదం పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యారెడ్డి, కార్పొరేటర్ అమృత, డా.ఎన్.గౌతంరావు తదితరులు

ANWARUL ULOOM COLLEGE FOR COMPUTER STUDIES
Approved by AICTE, Affiliated to Osmania University &Recognised by Govt.of TS.
New Mallepally Hyderabad 500001.
(Muslim Minority Institution)
ADMISSIONS NOTIFICATION
For category "B" Seats (Management Quota)

COURSE	TOTAL INTAKE	"B" CATEGORY
MBA	60	18

Admissions will be made on merit in order of preference as per Telangana State Norms.
Application can be obtained and submitted from the college on all working days from 20/09/2024 to 03/10/2024, between 10 am to 4 pm on payment of Rs.1000/- towards application and registration. Tution Fee Fix by TAFRC Telangana: Rs.70000/-per year for MBA **Further Details contact: 040-23340208, 7780606642, and 9885062290.**

అంబర్‌పేట: ఆజాద్, ప్రేంనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లడ్డూను రూ.2.40లక్షలకు సొంతం చేసుకున్న రత్నాకర్



విఘ్న పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్,కృష్ణంరాజు, రమణ, భరత్‌ముదిరాజ్, కాలేరు రామకృష్ణ,తదితరులు

శివాజీనగర్‌లో పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షురాలు డాక్టర్ శిరీషాయాదవ్, ఓం ప్రకాశ్‌యాదవ్,ప్రతినిధులు

నింబోలిఅడ్డాలో..

గుడిమల్కాపూర్ చౌరస్తాలో స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

నిమజ్జనంలో అమర్‌నాథ్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ వాసులు

అంబర్‌పేట: నల్లకుంట నర్సింహబస్తీ స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వినాయకుడి లడ్డూను రాష్ట్ర దళితసేన మహిళా విభాగం అధ్యక్షురాలు డా.రెడ్డిమల్ల పార్వతి రూ.1.15లక్షలకు వేలంపాటలో సొంతం చేసుకున్నారు

గోల్నాక గంగానగర్ భవానియంగ్‌మెన్స్ అసోసియేషన్ వినాయకుడి లడ్డూను రూ.75వేలకు సింగీతం కాంతు సొంతం చేసుకున్నారు. ఇందులో నాయకులు ఆర్కేబాబు, రాంచందర్, ఎస్.యాదగిరి పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో జరుగుతున్న గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి

ముషీరాబాద్‌లో నిమజ్జనానికి వెళ్తున్న గణనాథుడు

ప్రసాదం పంపిణీ చేస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం ఆనంద్‌కుమార్ గౌడ్

గోల్కొండలో నిమజ్జనాన్ని మైత్రీ,పీస్ కమిటీ సభ్యులతో కలిసి పర్యవేక్షిస్తున్న గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్,ఇన్‌స్పెక్టర్ సైదులు

నింబోలిఅడ్డాలో అన్నదానం చేస్తున్న జై భవానీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు

అంబర్‌పేట: వడ్డెరబస్తీ వెంకటేశ్వరనగర్ పురన్ శాంతి షీలా హోమ్స్ వినాయకుడి లడ్డూను రూ.75వేలకు శివకుమారి దక్కించుకున్నారు.

భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ..

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో బుర్జుగల్లీ వినాయకుడి పల్లకీసేవలో పాల్గొన్న ప్రతినిధులు

వాటర్ బాటిళ్ల పంపిణీ..

అన్నదానం

నిమజ్జనంలో..

గోల్నాక తులసీరాంనగర్ బస్తీ గణపతి లడ్డూను రూ.51,700లకు నారమోని వేణుగోపాల్ దక్కించుకున్నారు.

బాగ్‌అంబర్‌పేట స్వామి దయానంద్ వెల్ఫేర్ అసోసియేషన్ వినాయకుడి లడ్డూను రూ.81వేలకు ఊదరి శివ వేలం పాటలో సొంతం చేసుకున్నాడు

స్వాగతం పలుకుతున్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి

ఊరేగింపులో కలకలం

పోలీసుల అదుపులో యువతి, యువకుడు..?

బందోబస్తు పేరిట నిర్బంధించిన పోలీసులు

అర్ధరాత్రి వరకు

పోలీస్‌స్టేషన్‌లోనే బాధితులు

చార్మినార్, సెప్టెంబర్ 17 : సాఫీగా సాగుతున్న గణేష్ సామూహిక ఊరేగింపులో ఒక్కసారిగా కలకలం రేగింది. మంగళవారం నగర వ్యాప్తంగా గణేష్ సామూహిక నిమజ్జనం కొనసాగుతుండగా పాతనగరంలో ఓ యువతి ధరించిన దుస్తులు, ఆమెతో పాటు ఉన్న యువకుడిని గమనించిన స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ దాడికి యత్నించిన ఘటన చార్మినార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు , స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లాకు చెందిన బాధిత యువతి తన స్నేహితుడితో కలిసి నగరంలో జరిగే గణేష్ నిమజ్జనాన్ని చూసేందుకు వచ్చారు. ఇంట్లో చెప్పకుండా రావడంతోపాటు ఎవరికి తెలువకుండా ఉండడానికి బురఖా వేసుకొని నిమజ్జనాని వీక్షిస్తున్నది. వీరిని గమనించిన మరో వర్గం యువకులు బాధిత యువతితో ఉన్న యువకుడిపై దాడికి ప్రయత్నించారు. గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న పలువురు యువకులు దాడిని నిలువరించి ఆ యువకుడిని అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసులకు అప్పగించారు. పోలీసులు యువకునికి రక్షణ కల్పించి జరిగిన విషయాన్ని ఆరా తీయగా ఆ యువతి, యువకుడి జరిగిన తీరును వారికి వివరించారు.

దీంతో పోలీసులు ఆ జంటను పోలీస్‌స్టేషన్‌కు తరలించి స్థానికంగా నెలకొన్న ఉద్రిక్తతను నివారించారు. బాధితుల నుండి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు బందోబస్తులో సిబ్బంది కొరత కారణంగా బాధితులను పోలీస్‌స్టేషన్‌లోనే వేచిఉండాలని సూచించారు. దీంతో మంగళవారం అర్ధరాత్రి వరకు వారు పోలీస్‌స్టేషన్‌లో ఉండిపోయారు. పోలీసుల వ్యవహార శైలిపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరు పోలీసుల అదుపులోనే ఉన్నారని వెల్లడించారు.

'హిందువులంతా ఏకం కావాలి'

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 17: వినాయక నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి.ప్రతి యేటా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బాలాపూర్ నుండి హుస్సేన్ సాగర తీరం వరకు కొనసాగే వినాయక నిమజ్జనోత్సవాలు ఎంతో కనుల పండువగా కొనసాగాయి. ఈ యేడాది ఉజ్జయిని నుండి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు దీపాంకర్ మహారాజ్ స్వామిజీ, హర్యాణా గవర్నర్ బండారు దత్తాత్రేయలు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. వంద రోజులుగా తాను దేశంలోని పలు రాష్ట్రాలలో భిక్షాటన చేస్తున్నానన్నారు.తనకు భిక్షాటనలో నిత్యావసర సరుకులు,నగదు అవసరం లేదని కేవలం హిందువులంతా ఒక్కటవుతామని భిక్ష వేయాలని అడిగారు.హర్యాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ హిందువులలో ఐక్యత సాధించేందుకు గాను భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాటి నుంచి వినాయక నిమజ్జనోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తుందన్నారు.తాను ఈ వేదిక పైకి హర్యాణా గవర్నర్‌గా కాకుండా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యకర్తగా వచ్చానన్నారు.

ప్రవీణ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్యాగరాయ గన సభలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ నటుడు అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా ఎవరో జ్వాలలు రగిలించారు శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి పలువురిని అలరించింది.

జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరిస్తున్న టీఆర్ఎస్ నేత ఎంఎన్ శ్రీనివాస రావు

తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మద్యం బాటిళ్లు పట్టివేత

కాచిగూడ,సెప్టెంబర్ 17: వినాయక నిమజ్జన నిబంధనలకు విరుద్ధంగా గుట్టుచప్పుడు కాకుండా మద్యం బాటిళ్లను విక్రయిస్తున్న వ్యక్తిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. అడ్మిన్ ఎస్సై డి.సుభాశ్ తెలిపిన వివరాల ప్రకారం నింబోలిఅడ్డాకు చెందిన సుభాశ్ రామ్‌జీ చందని(64)గుట్టుచప్పుడు కాకుండా నింబోలిఅడ్డాలోని ఇంట్లో మద్యం బాటిళ్లను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నాడు. సమాచారం అందుకున్న అడ్మిన్ ఎస్సై ఘటనా స్థలానికి చేరుకుని సుభాశ్ రామ్‌జీచందని నుంచి 22 క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.